## ముంబైని ముంచెత్తిన వాన.. నీటమునిగిన రోడ్లు..

ముంబై: దేశ ఆర్థిక ముంబై రాజధానిలో (ముంబై) వర్షం దంచికొట్టింది. సోమవారం తెల్లవారు జామున మొదలైన వాన ఉదయం 7 గంటల వరకు ఏకధాటిగా కురుస్తూనే ఉంది. దీంతో వర్షపు నీరు ముంబై మహానగరాన్ని ముంచెత్తింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఎక్కడికక్కడ నీళ్లు నిలిచిపోవడంతో వాహనాలు నిలిచిపోయాయి. పలుప్రాంతాల్లో కార్లు, మోటారు సైకిళ్లు నీళ్లలో మునిగిపోయాయి.ఏడు గంటల్లో 300 మిల్లీమీటర్ల వర్షంపాతం నమోదయిందని అధికారులు తెలిపారు. అంధేరి, కుర్లా, భండూప్, కింగ్స్ సర్కిల్, దాదర్‌తోపాటు పలు ప్రాంతాలు నీటమునిగాయని చెప్పారు. భారీ వర్షానికి డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, దీంతో చాలా వాహనాలు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయని. దీంతోపాటు పట్టాలపై నుంచి వరద నీరు ప్రవహిస్త సబర్బన్ రైలు సర్వీసులకు అంతరాయం ఏర్పడింది.పలు రైళ్లను అధికారులు రద్దు చేశారు. పలు రైళ్లను సెంట్రల్ రైల్వే తాత్కాలికంగా రద్దు చేసింది. అదేవిధంగా ఆర్టీసీ బస్సులను కూడా నిలిపివేశారు. ఇక భారీ వర్షాల కారణంగా ముంబై, ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలకు ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ సెలవు ప్రకటించింది.

# అగ్రనేత


తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :123 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: మంగళవారం 09-07-2024 | పేజీలు:4 వెల: 2.00


## పార్లమెంట్ చర్చలు షరా మామూలే!



న్యూఢిల్లీ,వచ్చే అయిదేళ్ల కాలంలో పార్లమెంటు ఉభయ సభల్లో చర్చలు, వాగ్వాదాలు ఎలా ఉండబోతున్నాయో మొన్నటి సమావేశాలు చూచాయగా అద్దం పట్టాయి. పద్దెనిమిదవ లోక్ సభ సమావేశాలు, రాజ్యసభ సమావేశాలు వాడిగా, వేడిగా ప్రారంభం అయ్యాయి. పాలక, ప్రతిపక్షాలు తమ తమ ప్రసంగాలతో సభలను అట్టుడికించాయి కానీ, ఒక్కోసారి హద్దులు మీరడం కూడా జరిగింది. ఉభయ పక్షాల పనితీరుకు సంబంధించి వైవిధ్యాలు, వైరుధ్యాలు వ్యక్తం చేసుకోవడం జరిగింది. ఎన్నికలతో ముగిసిందనుకున్న ప్రచారాన్ని పాలక, ప్రతి పక్షాలు ఈ సమావేశాల్లో కూడా కొనసాగించడం విశేషం. ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి చేసిన ప్రసంగం మీదా, ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద చర్చలు చోటు చేసుకున్నాయి. ఉభయ పక్షాలు తమ విధానాలు, కార్యక్రమాల మీద కాకుండా ఎక్కువగా పరస్పర విమర్శలు, ఆరోపణలకు ప్రాధాన్యం ఇవ్వడం కూడా జరిగింది. నిజానికి ఇక్కడ జరిగినవి చర్చలు, గోష్ఠులు కావు. అపనమ్మకాలు, వైషమ్యాలే రాజ్యమేలాయి. ఇవి పార్లమెంటరీ విలువలకు పూర్తిగా భిన్నం. వీటినిబట్టి రానున్న కాలంలో పార్లమెంటు సమావేశాలు ఎలా ఉండబోతున్నాయో అర్థం చేసుకోవచ్చు.లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ సంఖ్యాబలం 99కి పెరగడంతో ఆ పార్టీలో ఆత్మవిశ్వాసం ఇనుమడించింది. చాలా ఏళ్ల తర్వాత ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ తన మొట్టమొదటి ప్రసంగాన్ని చేసి, పార్టీ సభ్యుల్లో ఉత్తేజం కలిగించారు. పాలక పక్షం తీరుతెన్నుల మీద, వైఫల్యాల మీద తనదైన శైలిలో అస్త్రశస్త్రాలు సంధించారు. సహజంగానే కొంత అప్రస్తుత, అసందర్భ వ్యాఖ్యానాలు, వ్యాఖ్యలు చేయడం కూడా జరిగింది. హిందూ మతం గురించి, అందులోనూ శివుడి గురించి లేశమాత్రంగా కూడా విషయ పరిజ్ఞానం లేని రాహుల్ గాంధీ వీటి గురించి ప్రస్తావించడం కొద్దిగా విమర్శలకు కారణమైనప్పటికీ, మొత్తం మీద ఆయన ప్రతిపక్ష నాయకుడి పాత్రను బాగానే పోషించినట్టు కనిపించింది. పాలక పక్ష సభ్యులు కూడా ఆయన ప్రసంగాన్ని సావధానంగా వినడం విశేషం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా యథాశక్తి కాంగ్రెస్ మీదా, ప్రతిపక్ష నాయకుడి మీదా మాటల అస్త్రాలను ప్రయోగించడం జరిగింది. ప్రతిపక్షాలు లేవనెత్తిన కొన్ని సమస్యలకు ఆయన తన పరిభాషలో సమాధానం ఇచ్చారు.పాలక పక్ష సభ్యులు, కేంద్ర మంత్రులు రాహుల్ గాంధీ మీద వ్యక్తిగత విమర్శలు చేయడానికి వెనుకాడలేదు. అనేక సందర్భాల్లో ఆయన వ్యాఖ్యల మీద ఆక్షేపణలు వ్యక్తం చేయవలసి వచ్చింది. కాగా, మోదీ ప్రసంగాన్ని అడుగడుగునా అడ్డుకోవడం ద్వారా ప్రతిపక్షాలు కూడా సమావేశాల నాణ్యతను వీలైనంతగా తగ్గించాయి. మోదీ కూడా గత 16, 17 లోక్ సభ సమావేశాల్లో మాదిరిగానే ప్రతిపక్షాలను తీవ్ర పదజాలంతో అడ్డుకున్నారు. ప్రతిపక్షాల మీద, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ మీద ఆయన విరుచుకుపడ్డ తీరు ఆయనలో వాగ్దాటి ఏమాత్రం తగ్గలేదనడానికి ఉదాహరణగా మారింది. ఆయన మణిపూర్ సమస్య గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించి, ఆ రాష్ట్రంలో పరిస్థితిని సాకల్యంగా వివరించడం జరిగింది. ఎప్పటి మాదిరిగానే మణిపూర్ వ్యవహారం మీద ప్రధాని సమాధానం ఇవ్వకుండా ప్రతిపక్షాలు అడ్డుకునే ప్రయత్నం చేశాయి.పార్లమెంటులో తప్పనిసరిగా ప్రజా సమస్యల మీద చర్చ జరగాల్సిన అవసరం ఉంది. విధానాలు, నిర్ణయాలు, కార్యక్రమాలు, పథకాల మీద వాగ్వాదాలు జరగడం కూడా సహజమైన, సాధారణమైన విషయమే. ఇందుకు పాలక పక్షంతో పాటు ప్రతిపక్షాలు కూడా పూర్తిగా సహకరించాల్సి ఉంటుంది. అదే సమయంలో పాలక, ప్రతిపక్షాల విషయంలో సభాపతి, సభాధ్యక్షుడు కూడా నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సి ఉంటుంది. సమావేశాలను, చర్చలను నిర్వహించడంలో లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ ఛైర్మన్ జగ్దీప్ ధన్కర్ నిష్పక్షపాతంగా వ్యవహరించడానికి శాయశక్తులా కృషి చేశారు. పార్లమెంట్ సభల నిర్వహణలో తమకున్న అనుభవాన్ని వారు వీలైనంతగా ఉపయోగించుకున్నారు. సమావేశాల సందర్భంగా రాహుల్ గాంధీ చేసిన కొన్ని అవాంఛనీయ వ్యాఖ్యలను స్పీకర్ రికార్డుల నుంచి తొలగించడంపై ప్రతిపక్షాలు తీవ్ర నిరసనలు వ్యక్తం చేశాయి. ప్రతిపక్షాలను ముందుగా సంప్రదించకుండా స్పీకర్ ఎమర్జెన్సీపై తీర్మానాన్ని చదవడం కూడా విమర్శలకు గురైంది. స్పీకర్ కేవలం పాలక పక్షానికి చెందిన వ్యక్తిగా మాత్రమే వ్యవహరిస్తున్నారని, ఆయన ప్రతిపక్షాలను కూడా పాలక పక్షంతో సమానంగా ఆదరించాల్సి ఉంటుందని కాంగ్రెస్ పార్టీతో సహా ప్రతిపక్షాలు వ్యాఖ్యానించాయి.

## 6 ప్రాజెక్టులపై సీఎం రేవంత్ స్పెషల్ ఫోకస్..



హైదరాబాద్,రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న పలు సాగునీటి ప్రాజెక్టులను వీలైనంత తొందరగా వినియోగంలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. ఇప్పటికే ప్రాజెక్టుల మీద నిధులు ఖర్చు పెట్టినవి.. అసంపూర్తిగా ఉన్నవి.. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన సాగునీటి ప్రాజెక్టులను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కీలక నిర్ణయం తీసుకున్నారు.వీటిలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీటిని అందించే ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. అటు గోదావరి బేసిన్ తో పాటు ఇటు కృష్ణా బేసిన్ లో అర్థాంతరంగా ఆగిపోయిన ? ప్రాజెక్టుల వివరాలన్నీ ఇరిగేషన్ ఇంజనీర్ల నుంచి ఆరా తీశారు.దాంతో పాటూ రైతులకు సాగునీటిని అందించాలంటే ఆయకట్టు భూములకు నీళ్లను పారించే డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం పదేండ్లలో చేపట్టిన ప్రాజెక్టులన్నీ బ్యారేజీలు, పంప్ హౌజులకే పరిమితమయ్యాయి.భారీగా అప్పులు తెచ్చి కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మించటం తప్ప మెయిన్ కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలు, ఆయకట్టుకు నీటిని అందించే కాల్వలు నిర్మించకుండానే వదిలేసింది. అదే తరహాలో గత ప్రభుత్వం చేపట్టిన చాలా ప్రాజెక్టులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. వీటన్నింటి మీదా అధికారులు దృష్టి పెట్టాలని%ౌ%వాటిని పూర్తి చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు.ఇటీవల పలు దఫాలుగా ఈ ప్రాజెక్టులపై చర్చించిన ముఖ్యమంత్రి తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టులు, వీలైనంత తొందరగా సాగునీటిని అందించేందుకు వీలున్న ప్రాజెక్టులను చేపడితే రైతులకు మేలు జరుగుతుందని, అందుకు అవసరమైన అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.ఇందులో భాగంగా గోదావరి బేసిన్ లో ఉన్న నీలం వాగు, పింప్రి ప్రాజెక్టు, పాలెం వాగు, మత్తడి వాగు, ఎస్సారెస్పీ స్టేజీ 2, సదర్మట్ ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించి పనులు పూర్తి చేసేందుకు దాదాపు రూ.241 కోట్లు ఖర్చవుతుందని, దాదాపు 48 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందుతుందని ఇరిగేషన్ విభాగం అంచనాలు రూపొందించింది.తక్కువ నిధులతో పూర్తయ్యే ఈ ప్రాజెక్టుల పనులను వీలైనంత తొందరగా పూర్తి చేపట్టాలని, వచ్చే ఏడాది 2025 మార్చి నాటికి వందకు వంద శాతం పనులు పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అందుకు వీలుగా నిర్ణీత గడువు నిర్దేశించుకోవాలని, ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.నీలంవాగు ద్వారా మంచిర్యాల జిల్లా, పింప్రి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా నిర్మల్ జిల్లా, పాలెం వాగు తో జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మత్తడివాగుతో ఆదిలాబాద్ జిల్లా, ఎస్సారెస్పీ స్టేజీ 2తో వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, జనగాం, సూర్యాపేట జిల్లాలకు, సదర్మట్ ప్రాజెక్టుతో నిర్మల్ జిల్లాలోని రైతులకు సాగునీరు అందుతుంది.

## అసోం వరద బాధితులకు రాహుల్ పరామర్శ



అసోం:భారీ వర్షాలతో అతలాకుతలమైన అసోం వరద బాధిత ప్రాంతాల్లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోమవారం ఉదయం పర్యటించారు.మేందుగా ఆయన కచార్ జిల్లాలో సిల్చార్‌ను సందర్శించారు. ఎయిర్‌పోర్టులో అస్సాం, మణిపూర్ కాంగ్రెస్ నేతలు ఆయన్ను కలిశారు. ఇక్కడ ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను రాహుల్ సందర్శించారు. ఈ సందర్భంగా వరద బాధితులతో ఆయన మాట్లాడారు. . అక్కడ జిబామ్ హయ్యర్ సెకండరీ స్కూల్‌లో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. . ఆ తర్వాత చురాచాంద్‌పూర్, మోయిరాంగ్‌లో శిబిరాలను సందర్శించి బాధితులను ఓదార్చారు.

వరదలకు 78 మంది బలి..

అస్సాంలో వరదలు, కొండచరియలు విరిగిపడిన కారణంగా ఇప్పటివరకు 78 మంది ప్రాణాలు కోల్పోయారు. ముఖ్యంగా కామ్‌రూప్, నాగౌన్, కచార్, ధుబ్రి, గోల్‌పరా, మెరిగావ్, హైలాకండి, దక్షిణ సల్మార, దిబ్రూగఢ్ సహా పలు జిల్లాలు వరదల దెబ్బకు అతలాకుతలం అయ్యాయి. బ్రహ్మపుత్ర, బరాక్‌లతో కలిపి మొత్తం ఆరు నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ కామ్‌రూప్‌లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.రాష్ట్రంలో వేల గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుపోయాయి. వరదల కారణంగా 63,490 హెక్టార్ల పంట భూమి నీట మునిగింది. అత్యధికంగా ధుబ్రి జిల్లాలో 7 లక్షల మందికి పైగా ప్రభావితమైనట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఆ తర్వాత దర్రాంగ్‌లో 1,86,108.. బార్పేటలో 1,39,399.. మెరిగావ్‌లో 1,46,045 మంది ప్రజలు ప్రభావితమయ్యారు. 47,103 మంది వరద బాధితులు 612 సహాయక శిబిరాల్లో ఆశ్రయం పొందుతున్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో ఆరుసార్లు వరదలు సంభవించాయి.

## తెలంగాణ వాటా కోరితే.. హైదరాబాద్‌లో వాటా ఏపీకివ్వాలి



హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఏం చర్చించారో ప్రజలకు చెప్పాలని, టీటీడీ ఆస్తుల్లో తెలంగాణ వాటా కోరినట్టయితే హైదరాబాద్ ఆదాయంలో ఏపీకి వాటా ఇవ్వడానికి వైసీపీ నేతలు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి డిమాండ్ చేశారు. వారు విలేకరులతో మాట్లాడుతూ ఉభయ ప్రదర్శనల ముఖ్యమంత్రుల సమావేశంలో ఏపీ ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత చంద్రబాబుపై ఉందని, ఈ కూటమిలో ఉన్న మూడు పార్టీలకు సమాధానం చెప్పాలని, ఏపీ నుంచి పోలవరం ముంపు మండలాలు, ఓడరేవులు, టీటీడీ ఆస్తుల్లో తెలంగాణ వాటా కోరినట్లు వస్తున్న వార్తల్లో నిజమేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నం. చంద్రబాబు రూపంలో ఏపీకి పాపం తగిలిందని. రాష్ట్ర విభజనకు కారణం చంద్రబాబేనని, ఓటుకు నోటు కేసులో దొరికిపోయి పారిపోయి వచ్చారని, ఏపీ ఆస్తులు ఎందుకు వదిలేసి పారిపోయి వచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్నీ ఆరంభ శూరత్వాలేనని, అనుకూల మీడియాలో ప్రచారం తప్ప సాధించిన ఫలితాలు ఏమీ లేవని ఎద్దేవాచేశారు. ఇరురాల ముఖ్యమంత్రుల సమావేశంలో ఏ అంశాలకు పరిష్కారం లభించిందనే విషయాన్ని వెల్లడించినట్లు చెప్పారు. హైదరాబాద్, నగరాన్ని అభివృద్ధి చేసేందుకు ఒక ఆర్కిటెక్ట్ మాదిరిగా చంద్రబాబును రేవంత్ రెడ్డి చేసినట్లుందని కాకాణి ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రుల సమావేశానికి దశ, దిశ లేదని, పరస్పర డబ్బా తప్ప సాధించిందేమీ లేదని. 9 ఏండ్లు ఉమ్మడిగా ఉండటానికి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు పోలవరం గురించి ఏనాడూ ఆలోచించలేదని చెప్పారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ముంపు మండలాల్లోని గ్రామాలను తెలంగాణలో విలీనం చేస్తే సమస్య మళ్లీ మొదటికి వస్తుందని చెప్పారు. టీటీడీలో కూడా తెలంగాణ వాటా అడిగినట్టు సమాచారం వచ్చిందని, దీన్ని మంత్రులు ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. 9,10వ షెడ్యూల్ కింద రావాల్సిన ఆస్తులు ఎన్నో ఉన్నాయి, వీటిపై చంద్రబాబు స్పందించలేదని విజయసాయిరెడ్డి.

## విభజన సమస్యలపై చంద్రబాబు దీక్షలు రేవంత్ రెడ్డికి సవాల్!



హైదరాబాద్,రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు శనివారం హైదరాబాద్‌లో హై-ప్రొఫైల్‌తో, వారి మధ్య ఉన్న అనుబంధం మరోసారి బహిర్గతమైంది, ఎందుకంటే టీడీపీ మాజీ ఎమ్మెల్యేగా రేవంత్ రెడ్డిని రాజకీయంగా చంద్రబాబు నాయుడు ప్రోత్సహించారు.కాంగ్రెస్‌లో చేరడం నుండి ప్రతిష్టాత్మకమైన టిపిసిసి అధ్యక్ష పదవిని పొందడం మరియు తరువాత తెలంగాణ ముఖ్యమంత్రి కావడం వరకు రేవంత్ ప్రయాణం చాలా మంది సీనియర్ కాంగ్రెస్ నాయకుల వాదనలను పట్టించుకోకుండా నాయుడు నుండి 'దాచిన' మద్దతు ఉందని చాలా మంది భావిస్తున్నారు.కాంగ్రెస్ సీనియర్‌ల విశ్వాసాన్ని చూరగొనేందుకు రేవంత్‌రెడ్డి తీవ్రంగా కష్టపడుతున్నా, ఇప్పటికీ ఆయనను -బయటి వ్యక్తిగా చూస్తున్నారుబీ పార్టీలోని చాలా మంది, ఈ సమావేశం అతనికి రాజకీయంగా మరిన్ని ఇబ్బందులకు దారితీసే అవకాశం ఉంది. అంతేకాదు, టీడీపీ ఎదుగుదల తెలంగాణలో కాంగ్రెస్ బలాన్ని దెబ్బతీస్తుందని వారం రోజుల క్రితం రేవంత్‌రెడ్డి స్వయంగా ఢిల్లీలో మీడియాతో అంగీకరించారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకూడదని టీడీపీ తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్‌కు బలం చేకూర్చేందుకు దోహదపడిందని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా, ఈ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేస్తే దాదాపు 10 శాతం ఓట్లు వస్తాయని, ఇది వివిధ పార్టీల సీట్లు గెలుచుకునే నంబర్ గేమ్‌ను ఆటోమేటిక్‌గా మారుస్తుందని ఆయన అన్నారు.ఒక రకంగా చెప్పాలంటే, దశాబ్దం తర్వాత మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రాకుండా టీడీపీ బలంగా ఉండటం వల్లే అడ్డుకోవచ్చుననే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ నుంచి తిరుగు ప్రయాణంలో చంద్రబాబు నాయుడుకు ఎయిర్‌పోర్ట్‌లో ఘన స్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు, ఆయన నివాసం నుంచి టీడీపీ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా తీసుకెళ్లడంతో పాటు నగరమంతటా పసుపు కటౌట్‌లు ఏర్పాటు చేశారు. , సహజంగానే కాంగ్రెస్ వర్గాల్లో కలకలం రేపుతోంది.తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం వస్తుందని, అందుకు అనుగుణంగా పార్టీని పూర్తి స్థాయిలో పునర్వ్యవస్థీకరించాలని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. "మేం 20 ఏళ్లుగా ప్రతిపక్షంలో ఉన్నాం. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పనిచేయాలా వద్దా? టీడీపీ పుట్టింది తెలంగాణ గడ్డలో , ఇక్కడే కొనసాగాలా వద్దా? ఆదివారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో పార్టీ కార్యకర్తలను ఆయన ప్రశ్నించారు.చాలా మంది నేతలు పార్టీని వీడినప్పటికీ తెలంగాణలో పార్టీ జెండాను పట్టుకున్న కార్యకర్తలు ఉన్నారని టీడీపీ చెబుతోంది. 'త్వరలో పార్టీ పునర్నిర్మాణం జరుగుతుంది. యువత మరియు విద్యావంతులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది మరియు ఈ ఫౌండేషన్ రాబోయే 30 సంవత్సరాలకు నాణ్యమైన నాయకత్వాన్ని ఉత్పత్తి చేస్తుంది, "అన్నారాయన.ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు భిన్నమైన రాజకీయ విధానాన్ని అవలంబిస్తామని నాయుడు ప్రకటించారు. తెలంగాణలో తెలుగుదేశం అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. గతంలో కూడా చాలా సందర్భాల్లో తెలంగాణ టీడీపీ నేతలతో చంద్రబాబు ఇలాంటి మాటలే చెప్పారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న రాజకీయ పరిమితుల కారణంగా ఆయన ముందుకు సాగలేదు.ఇప్పుడు తెలంగాణలో టీడీపీని శక్తిమంతంగా తీర్చిదిద్దడంలో చంద్రబాబు నిజంగా సీరియస్ గా ఉన్నారా అనేది పెద్ద ప్రశ్న. అలా అయితే, అది సహజంగానే కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డికి తప్పుడు సంకేతాలు పంపుతుంది.

## పదే పదే మోసం చేయడంలో చంద్రబాబు సక్సెస్ అయ్యారు..



అమరావతి, అసాధ్యమైన హామీలతో ప్రత్యర్థులు అందలం ఎక్కారని వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని.. హామీలను ఎగ్గొట్టాలని చంద్రబాబు చూస్తున్నారని చెబుతున్నారు. అలవికాని హామీలివ్వడం ఎందుకు? ఇప్పుడు అమలు చేయలేమని చేతులెత్తేయడం ఎందుకని ప్రశ్నించారు. వైసీపీ వైఎస్సార్ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వైఎస్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడారు. అసాధ్యమైన హామీలతో ప్రత్యర్థులు అందలం ఎక్కారని సజ్జల ఏర్పాటు. అధికారంలోకి వచ్చిన వారు హామీలను అమలు చేయలేమని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. కాదన్నట్లుగా చంద్రబాబు ఇప్పుడు మాట్లాడటానికి సాధ్యం కాదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చంద్రబాబు అంటున్నారని.. ఆర్నెల్ల క్రితం హామీలిచ్చేప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంచనా లేదా అని ప్రశ్నించారు. అలవికాని హామీలివ్వడం ఎందుకు? ఇప్పుడు అమలు చేయలేమని చేతులెత్తేయడం ఎందుకని లేదు.చంద్రబాబు ఇచ్చిన హామీల్లో కనీసం 10 శాతం హామీలు కూడా వైసీపీకి ఈ పరిస్థితి వచ్చేది కాదు అని సజ్జల తెలిపారు. కానీ అది జగన్ పద్ధతి కాదని చెప్పారు. అలవికాని హామీలిచ్చి ప్రజల్ని మోసం చేయడం జగన్‌కు ఇష్టం లేదని స్పష్టం చేశారు. పదే పదే అలా మోసం చేయడంలో చంద్రబాబు సక్సెస్ అయ్యారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలను చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోతే చంద్రబాబును అందరూ కలిసి నిలదీద్దాం. రాష్ట్రానికి ఏ ఇబ్బంది కలిగినా వైసీపీ చూస్తూ ఊరుకోబోదని అన్నారు. ప్రజల పక్షాన పోరాటానికి తమ పార్టీ ఎప్పుడూ సిద్ధమేనని స్పష్టం చేశారు. వైఎస్ ఆశయ సాధన కోసం జగన్ ఎంతో కృషి చేశారు. ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశామని అన్నారు. కుల, మత, ప్రాంత, రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా జగన్ పరిపాలన చేశారు. విద్య, వైద్య రంగాల్లో జగన్ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. ఇళ్ల ముంగిటకే పరిపాలనను తెచ్చారని అన్నారు.

### రెండో రోజు శోభాయమానంగా జగన్నాథ రథయాత్ర..

ఒడిశాలోని పూరి జగన్నాథుడి రథయాత్ర ండో రోజు శోభాయమానంగా సాగుతోంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగారు. దాదాపు 53 సంవత్సరాల తర్వాత జగన్నాథుడి రథయాత్ర రెండురోజుల పాటు కొనసాగుతున్న విషయం తెలిసిందే. 1971లో రెండు రోజులపాటు రథయాత్ర జరిగింది. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడే ఈ యాత్రను రెండు రోజుల పాటు నిర్వహించారు. ఈ నేపథ్యంలో చివరి రోజైన నేడు జగన్నాథుడిని దర్శించుకునేందుకు దేశ నలమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఈ యాత్రలో పాల్గొనేందుకు తరలివచ్చారు.

# భద్రాద్రి అభివృద్ధిపై పడని అడుగులు

భద్రాద్రికొత్తగూడెం,యాదాద్రి తరహాలోనే భద్రాద్రిని కూడా అద్భుత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దే సంకల్పానికి ముహూర్తం కుదరడం లేదు. మరోవైపు పోలవరంతో భద్రాద్రికి ముప్పు అన్న ఆందోళన వస్తోంది. ఈ రెడు విషయాలపై ఎలాంటి స్పందనా కానరావడం లేదు. మరోవైపు భద్రాద్రి రక్షణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. భద్రాచలం ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్‌ప్లాన్ రూపకల్పన పై గతంలో భద్రాచలానికి వచ్చి అధికారులు,నాటి మంత్రి తుమ్మల తదితరులతో చర్చించి, పలుసూచనలు చేశారు. ఆలయ అధికారులు, దేవస్థానం పండితులు, స్థపతులతో కలిసి భద్రాద్రి అభివృద్ధి మాస్టర్ ప్లాన్ గురించి చర్చించారు. కానీ అవన్నీ పక్కకుపోయాయి. తుమ్మల రాజకీయంగా ఇప్పుడు మళ్లీ బలంగా ఉన్నందున ఆయన దీనిని ముందుకు తీసుకుని వెళ్లాలని అన్నారు. గతంలో ప్రకటించిన వంద కోట్ల అభివృద్ధి నిధులతో చేపట్టబోయే పనుల కోసం ప్రస్తుతం మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని స్థానికులు కోరుతున్నారు. యాదాద్రి లాగా భద్రాద్రిని పునర్నించాలని కోరుతున్నారు. భద్రాద్రి ఆలయాన్ని జాతీయస్థాయిలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలన్నదే తెలంగాణ ప్రభుత్వ సంకల్పంగా ఉందని నాటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. ఇప్పుడు ఆయన కూడా మంత్రిగా ఉన్నందున చొరవ తీసుకోవాలని అన్నారు. ఏళ్లు దాటినా కార్యాచరణ గడపదాటలేదు. ఇక్కడ ఏటా శ్రీరామ నవమి, సీతారామ చంద్రస్వామి కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. అయినా ఆలయ అభివృద్ధి ప్రణాళిక మాత్రం ముందుకు సాగడం లేదు. ఆలయ అభివృద్ధిని చేవట్టి భద్రాద్రిని పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దాలని స్థానికులుకోరుతున్నారు.

# బయటకు వచ్చేదెప్పుడు?

హైదరాబాద్,'ఏమవుతుందంకుల్ ఈడీనా.. బోడీనా.. ఎవరైతే వారు నోటీసులు ఇస్తే మేం వారికి సమాధానం ఇస్తాం' అంటూ ఒక ఇంటర్వ్యూలో కేసీఆర్ కుమార్తె కవిత చేసిన వ్యాఖ్యలు తరచూ చర్చకు వస్తున్నాయి. ఢిల్లీ లిక్కర్ స్కాంలో తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొన్న మొదట్లో.. తనకు లిక్కర్ స్కాంకు అస్సలు సంబంధమే లేదని వాదించిన కవిత ఇప్పుడు తిహార్ జైల్లో ఉన్నారు. అరెస్టు అయ్యే అవకాశాలే లేవన్నట్లుగా ప్రచారం జరిగిన స్థానం నుంచి.. ఇప్పుడా కేసులో బెయిల్ వస్తే చాలు భగవంతుడా? అన్న వరకు విషయం వెళ్లటం చూసినప్పుడు.. ఈ కేసులో కవిత పీకల్లోతు కూరుకుపోయారా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది.ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఇప్పటివరకు జైలుపాలైన వారిని చూస్తే.. చాలా తక్కువ మందికి తప్పించి బెయిల్ రాకపోవటం కనిపిస్తుంది. ఎవరి వరకో ఎందుకు ఢిల్లీ ఉప ముఖ్యమంత్రిగా వ్యవహరించిన మనీశ్ సిసోడియా విషయాన్నే తీసుకుంటే.. ఆయన్ను అరెస్టు చేసి జైలుకు పంపి ఇప్పటికి పదిహేడు నెలలకు పైనే కావొస్తోంది. అయినా.. ఆయన బెయిల్ మీద బయటకు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా కనిపిస్తున్నాయి. ఇక.. ఢిల్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేజ్రీవాల్ సైతం ఈ కేసులో అరెస్టు కావటం.. ఆయనకు బెయిల్ వచ్చేస్తుందని ప్రచారం జరుగుతున్నా.. వచ్చినట్లుగా అనిపించటం.. కానీ రాకపోవటం లాంటి పరిణామాల్ని చూస్తున్నాం.తాజాగా సైతం బెయిల్ విషయంలో కవితకు మరోసారి చుక్కెదురైంది. ఈ ఉదంతంలో కవిత జైలుకు వెళ్లి అప్పుడే మూడున్నర నెలలు అవుతోంది. అసలు అరెస్టు అయ్యే అవకాశమే లేదన్న చర్చ నుంచి.. అరెస్టు కావటం.. బెయిల్ రావటం అంతకంతకూ కష్టంగా మారుతున్న వైనం గులాబీ అధినాయకత్వానికి మింగుడుపడటం లేదంటున్నారు. ఈ ఏడాది మార్చి 16న హైదరాబాద్ లోని ఇంట్లో కవితను ఈడీ అరెస్టు చేయటం.. ఢిల్లీకి తరలించటం.. ఆ వెంటనే అరెస్టును చూపించి తీహార్ జైలుకు తరలించటంలాంటి పరిణామాలు ఒకటి తర్వాత ఒకటి చొప్పున వేగంగా సాగిపోయాయి.లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావటానికి ఒక రోజు ముందు కవిత అరెస్టు మొత్తం రాజకీయ ప్రేరేపితంగా అభిప్రాయం వ్యక్తమవుతున్నప్పటికీ.. కేసీఆర్ కు ఉన్న పలుకుబడి.. న్యాయవాద రంగంలో ఆయనకున్న పరిచయాలు.. ఆయన పిలిస్తే పరుగులు తీస్తూ వచ్చే బడా లాయర్ల ధాటికి కోర్టు ఇప్పటికే బెయిల్ ఇచ్చి ఉండాల్సింది. అలా జరగకపోవటం వెనుక కారణం ఏమిటి? అన్నదిప్పుడు ప్రశ్న. లిక్కర్ స్కాంలో కవిత పాత్రను ఎస్టాబ్లిష్ చేసే విషయంలో విచారణ సంస్థలు సక్సెస్ అయ్యాయన్న మాట బలంగా వినిపిస్తోంది. ఇదే.. కవిత తరఫు లాయర్లకు ఇబ్బందిగా మారిందని.. ఈ కారణంతోనే బెయిల్ సైతం దొరకట్లేదంటున్నారు.కవిత అరెస్టు అయిన మొదట్లో గరిష్ఠంగా నెల పాటు జైల్లో ఉండే వీలుందని.. లేదంటూ యాభై రోజులకు మించి ఆమె జైల్లో ఉండే అవకాశం లేదన్నట్లుగా ప్రచారం జరిగింది. చూస్తుండగానే వంద రోజులు దాటి పోయి.. నాలుగు నెలలు అయ్యే పరిస్థితుల్లోకి వచ్చింది. ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం రాని పరిస్థితి. అదే సమయంలో ఈ కేసులో అరెస్టు అయిన వారికి బెయిల్ ఉపశమనం చాలా చాలా తక్కువగా రావటం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో కవితకు బెయిల్ ఎప్పుడున్న విషయంలో మరింత ఆలస్యమవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో కవితకు బెయిల్ ఎప్పుడు లభిస్తుందన్న దానిపై గులాబీ ముఖ్యనేతలు సైతం ఏమీ చెప్పలేకపోవటమే దీనికి నిదర్శనమని చెప్పక తప్పదు.

# పౌరసరఫరాల అక్రమాలపై నజర్

హైదరాబాద్, ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సరఫరా చేస్తున్న నిత్యావసర సరకుల అక్రమ రవాణాకు అడుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. వివిధ స్థాయిల్లో కొనసాగుతున్న అక్రమ దందాకు చెక్‌పెట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని పటిష్టం చేసే పనిలో ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వ, ప్రైవేట్ గోదాంలను నిరంతరం పరిశీలించి బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలకు ఉపక్రమించారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకున్నా మార్పు రాకుండా అలాగే రవాణా చేస్తే పీడీ యాక్టు కింద కఠిన చర్యలు చేపడతారు. అవసరమైతే రైసుమిల్లర్స్, రవాణా గుత్తే దారులపై చర్యలు తీసుకుంటారు. ప్రస్తుతం పౌరసరఫరాల శాఖకు సంబంధించిన అధికారులు అక్కడక్కడ దాడులు నిర్వహించినప్పటికి పూర్తిస్థాయిలో అక్రమ రవాణా అరికట్టలేక పోతున్నారు. దీంతో అన్ని జిల్లాలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. పలు అవినీతి అరోపణలను ఎదుర్కొంటున్న పౌరసరఫరాల శాఖ పనితీరును మెరుగుపరచడంతో పాటు ఆ వ్యవస్థను పటిష్టం చేసేందుకు కఠిన చర్యలు తీఉకుంటున్నారు. ధాన్యం సేకరణలో రైతుకు కనీస మద్దతు ధర, సీఎంఆర్ పథకం కింద బియ్యానికి మెరుగుపెట్టడం, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలు, ఇతర పథకాలకు పౌరసరఫరాల సంస్థ రైసుమిల్లర్ల నుంచి సన్నబియ్యం కొనుగోలు చేస్తోంది. ఏటా సుమారు రూ. 10 వేల కోట్లకు పైగా వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తున్న శాఖలో అధికారులు, సిబ్బంది కొరతతో పాటు నిర్లక్ష్యంతో వందల కోట్ల రూపాయల సరకులు పక్కదారి పడుతున్నాయి. సరకులను పక్కదారి పట్టిస్తున్న అక్రమదారులను గుర్తించినా స్థానిక అధికారులు వారిపై చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. దీంతో యథేచ్ఛగా జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో ఐదు బృందాలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఏర్పాటు చేస్తూ పౌరసరఫరాల శాఖ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.

# సయోధ్యా?.. సమరమా?.. తొలి సమావేశాల్లోనే ఢీ అంటే ఢీ

న్యూఢిల్లీ: హోరాహోరీగా సాగిన ఎన్నికల అనంతరం కొలువుదీరిన లోక్‌సభ తొలి సమావేశాల్లోనే అధికార ఎన్డీయే, ప్రతిపక్ష ఇండియా కూటమి ఢీ అంటే ఢీ అనే పద్ధతిలో మాట యుద్ధానికి దిగాయి. దీంతో రానున్న రోజుల్లో సైతం పార్లమెంటు సమావేశాలు ఉభయ పక్షాల మధ్య నువ్వా? నేనా? అనే తీరులోనే సాగే అవకాశం ఉన్నదనే చర్చలు జరుగుతున్నాయి. మొత్తానికి గత రెండు లోక్‌సభలకు భిన్నంగా మోదీ మూడో హయాం సాగబోతున్నదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సంఖ్యాబలం రీత్యా అధికారపక్షంతో దాదాపు సమాన స్థాయిలో ప్రతిపక్షం ఉన్నది.బీజేపీ పదేళ్ల తర్వాత సొంతగా మెజార్టీ లేక, భాగస్వామ్య పార్టీలపై ఆధారపడాల్సిన గడ్డు స్థితిని ఎదుర్కొంటున్నది. మరోవైపు ప్రతిపక్షం పదేళ్ల తర్వాత లోక్‌సభలో నాయకుడిని కలిగి ఉన్నది. అయినా.. సంఖ్యాబలంలో తగ్గినా.. తమ వైఖరిలో మార్పేమీ ఉండబోదన్న సంకేతాలను బీజేపీ ఈ సమావేశాల ద్వారా ఇచ్చిందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రొటెం స్పీకర్ ఎంపిక, స్పీకర్ ఎన్నిక, డిప్యూటీ స్పీకర్ పదవి విషయంలో ప్రతిపక్షాల డిమాండ్లను కనీసంగా పట్టించుకోకపోవడాన్ని ఇందుకు ఉదాహరణగా చూపుతున్నారు.రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు సమాధానం ఇచ్చిన ప్రధాన మంత్రి ఎన్డీయే వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని, వరుసగా మూడోసారి ప్రతిపక్షం ఓడిపోయిందని చెప్పారు. కాంగ్రెస్‌ను పరాన్న జీవి పార్టీగా అభివర్ణించిన మోదీ.. మిత్రపక్షాల సహకారంతోనే 99 సీట్లు తెచ్చుకోగలిగిందని అన్నారు. మరోవైపు ఇండియా కూటమి పటిష్టంగానే ఉన్నదని ప్రతిపక్ష పార్టీలు పార్లమెంటులో చాటి చెప్పాయి. లోక్‌సభలో మాట్లాడిన ప్రతిపక్ష పార్టీల ఎంపీలు.. మోదీ చరిష్మా కోల్పోయారని, మెజార్టీకూడా సాధించుకోలేని మోదీకి దేశానికి నాయకత్వం వహించే నైతిక అధికారం లేదని తేల్చి చెప్పాయి.ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్ష కూటమి ప్రధానంగా ప్రస్తావిస్తూ వచ్చిన రాజ్యాంగానికి ముప్పు, దర్యాప్తు సంస్థల దుర్వినియోగం, విద్వేష ప్రచారాలు, రైతుల ఈతిబాధలు, అగ్నివీర్ పథకం వంటివాటిని ప్రతిపక్ష నేతగా తన తొలి ప్రసంగంలో రాహుల్ గాంధీ మరోసారి లేవనెత్తారు. నీట్ అంశాన్ని సైతం ప్రస్తావించారు. ఇక్కడ ప్రతిపక్ష కూటమిలో ఒక లోపం కనిపించింది. స్పీకర్ ఎన్నిక విషయంలో కాంగ్రెస్, తృణమూల్ భిన్నంగా స్పందించాయి. స్పీకర్ ఓంబిర్లా ఎమర్జెన్సీ ప్రస్తావన చేసినప్పుడు కాంగ్రెస్ నిరసనలో తృణమూల్ భాగస్వామి కాకపోవడం గమనార్హం. మొత్తంమీద కొత్త లోక్‌సభ తొలి సమావేశాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య విభేదాలు మరింత పెరిగాయనే అభిప్రాయం సర్వత్రా వినిపిస్తున్నది. అంతేకాదు.. ఇంకా రెండు పక్షాలూ ఎన్నికల ప్రచారం మూడ్ నుంచి ఇంకా బయటపడినట్టు కూడా కనిపించడం లేదు.

### తీరు మార్చుకోని ప్రధాని

బీజేపీకి మెజార్టీ లేనప్పటికీ, తాను రెండు కీలక భాగస్వామ్య పక్షాలపై ఆధారపడినప్పటికీ ప్రధాని మోదీ తన వ్యవహారశైలి మార్చుకున్నట్టు కనిపించడం లేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. 18వ లోక్‌సభ ప్రారంభ సమావేశాల్లో ఆయన మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించారని పలువురు చెబుతున్నారు. ఆయన



రెండు గంటల పాటు ప్రసంగించినంత సేపూ ప్రతిపక్షాలు సేవ్ మణిపూర్, భారత్ జోడో అంటూ నినాదాలు చేయడం వినిపించింది. గతంలో ఏ ప్రధాన మంత్రి తన ప్రసంగం సమయంలో ఇంతటి సుదీర్ఘ నిరసనలు, నినాదాలు ఎదుర్కొనలేదేమో! మోదీ ప్రసంగంలో మూడు అంశాలు కీలకంగా ఉన్నాయి. ఒకటి.. రాహుల్‌గాంధీని, కాంగ్రెను తీవ్రస్థాయిలో విమర్శించడం, రెండోది వికసిత్ భారత్ అని పదే పదే చెప్పుకోవడం, మూడోది హిందూ మతానికి బలమైన సమర్థన వాస్తవానికి ఈ మూడు కొత్తగా చెప్పినవేమీ కాదు.. ఎన్నికల ప్రచారంలో చెప్పిన ఇవే అంశాలు బీజేపీకి 63 సీట్లను తగ్గించి, సొంతగా మెజార్టీకి దూరంగా నిలిపాయి.నిజానికి మూడో మూడో విడత పాలన రెండు ప్రధాన పరీక్షలు యూజీసీ నెట్, నీట్‌లలో అవకతవకలు, గొప్పగా చెప్పుకొన్న మౌలిక వసతులైన విమానాశ్రయాల్లో కూలిన కప్పులు, రైలు ప్రమాదాలు, భారీ ఎక్స్‌ప్రెస్ హైవేల్లో పగుళ్లు, ఆఖరుకు కొత్తగా నిర్మించిన రామాలయంలో వర్షపు నీటి లీకేజీలతో మొదలైంది. వీటికి తాజాగా హత్రాస్‌లో ఘోరమైన తొక్కిసలాట జమకూడింది. ఇక మణిపూర్ అంశం సరేసరి. లోక్‌సభలో మాట్లాడేందుకు ఇన్నర్ మణిపూర్ ఎంపీ బిమోల్ అకోయిజామ్‌కు అర్ధరాత్రికి అవకాశం ఇచ్చారు. విశేషం ఏమిటంటే.. లోక్‌సభలో మోదీ ప్రసంగంలో ఈ అంశాలేవీ చోటుచేసుకోలేదు. నీట్, యూజీసీ నెట్‌పై ఏదో మాటవరుసకు తేల్చిపారేశారు. రాహుల్ ప్రసంగంలో అనేక భాగాలను తొలగిస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకోవడం అధికార ప్రతిపక్షాల మధ్య మరింత ఆజ్యం పోసిందని విశ్లేషకులు అంటున్నారు.ప్రతిపక్ష నేత ప్రసంగంలో ఇంత భారీ కోతలు కూడా బహుశా ఇదే తొలిసారి అని చెబుతున్నారు. సాధారణంగా ప్రధాని మాటలకు ఎంత విలువ ఉంటుందో ప్రతిపక్ష నేతకూ కూడా అంతే విలువ ఉంటుందని ఒక సీనియర్ జర్నలిస్టు చెప్పారు. కానీ.. తొలి సమావేశాల్లోనే ప్రతిపక్ష నేత ప్రసంగంలో భారీ కోతలు విధించడం రాబోయే రోజుల్లో అధికార, విపక్షాల మధ్య నెలకొనే పరిస్థితికి సంకేతంగా నిలుస్తున్నదని అన్నారు. గత రెండు సభల కంటే భిన్నంగా ఈసారి సమావేశాలు కొనసాగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని అంచనా వేశారు. లోక్‌సభలో బలాబలాల్లో విప్లవాత్మక మార్పు ఉన్న విషయాన్ని గుర్తించాలని ఆయన అభిప్రాయపడ్డారు. 234 మంది సభ్యులతో బలంగా ఉన్న ప్రతిపక్షం గొంతు అణచాలంటే సాధ్యం కాదని చెప్పారు.

# కొనుగోళ్లు జరక్క కంది రైతుల అవస్థలు

రంగారెడ్డి,అష్టకష్టాలు పడి పండించిన పంటను సైతం రైతన్న అమ్ముకోలేక దిగాలు పడుతున్నాడు. రేయింబవళ్లు కష్టపడి, ఎకరాకు 10వేల నుంచి రూ.20వేలు పెట్టుబడి పెట్టి పండించిన పంటకు ధర అందక రైతన్న కుదేలవుతున్నాడు. మద్దతు ధరకైనా అమ్ముకుందామంటే కొనేవారు లేక దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోతున్నారు. నిన్నటి దాక పత్తి అమ్ముకోవడానికి అష్టకష్టాలు పడిన రైతులు నేడు కందులు విక్రయించడానికి అవస్థలు పడుతున్నారు. మార్కెట్లలో రాశులు పోసి కొనేవారికోసం ఎదురు చూస్తున్నారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం, ప్రారంభించిన చోట కొనుగోలు లేక రైతులు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. గతంలో కందులు హాకాసంస్థ ఆధ్వర్యంలో కొనుగోలు చేసేవారు. ఇప్పుడు హాకాసంస్థ కొనుగోలు చేయట్లేదు. దాంతో కందుల కొనుగోలు బాధ్యతను మార్క్‌ఫెడ్ సంస్థకు అప్పగించారు. అటు సహకార సంఘాల సిబ్బంది ఎన్నికల హడావుడిలో ఉండటంతో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన చోట కూడా కందులు కొనుగోలు చేయడం లేదు.

# తగ్గిన ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డర్లు

విజయవాడ,పట్టణంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిన ఆన్‌లైన్ ఫుడ్ బిజినెస్ ఇప్పుడు అమాంతంగా పడిపోయింది. ప్రస్తుతం ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డర్లు గతంతో పోలిస్తే 40 శాతంపైగా పడిపోయాయి. నాణ్యతా లోపమే దీనికి కారణమని తెలుస్తోంది. ఆన్‌లైన్ ఆర్డర్లతో హోటళ్ల వ్యాపారం మూడుపువ్వులు ఆరు కాయలు అన్నట్లుగా పెద్దఎత్తున సాగింది. అయితే ఈ ముచ్చట ఏడాది గడవకముందే తీరిపోయింది. ఏడాది క్రితం గుంటూరులో ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ చేసే సంస్థలు ప్రవేశించాయి. విశేష ఆదరణ పొందాయి. ఒక్క వినియోగదారులకే కాకుండా హోటళ్లకు కూడా విపరీతమైన వ్యాపారాన్ని సమకూర్చిపెట్టాయి. అయితే ఏడాది తిరక్కుండానే ఆన్‌లైన్ ఆర్డర్లు భారీగా తగ్గిపోయాయి. ఒకప్పుడు ఏ వీధిలో చూసినా, ఏ హోటల్ ముందు చూసినా రెండు ప్రఖ్యాత సంస్థల డెలివరీ బాయ్స్ దర్శనమిచ్చేవారు. కానీ ప్రస్తుతం వారి కోసం వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. క్రమంగా ఈ మార్పు వచ్చిందని వ్యాపారులు కూడా అంగీకరిస్తున్నారు. నలుగురు కలిస్తే ఆర్డర్ ఇప్పించేలా వ్యవస్థ సృష్టించబడింది. ఈ క్రమంలోనే క్వాలిటీ, క్వాంటిటీ పడిపోయాయని ఆరోపణలు వచ్చాయి. దీంతో వినియోగదారులు అసంతృప్తి చెందారు. డెలివరీలు తగ్గించి నేరుగా హోటళ్ల నుంచి తెప్పించుకునేందుకే ఇష్టపడుతున్నారు. ఇదే విషయంపై డెలివరీ బాయ్స్‌ను అభిప్రాయం అడగ్గా పార్శిల్ అంటే నాణ్యత విషయంలో రాజీపడ్డారని, అదే విధంగా సాధారణంగా ఇచ్చే పరిమాణం కన్నా తగ్గించారని హోటల్స్‌లో కూడా వారి వద్దకు వచ్చే వినియోగదారుల కోసం ఒక రకం వంట, ఆన్‌లైన్ వారి కోసం ప్రత్యేకంగా మరో వంట తయారు చేశారని దీంతో ఆర్డర్లు తగ్గిపోయాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. వినియోగదారులు మాత్రం పెరగలేదు. కారణాలు అర్థం కావడం లేదని కొందరు హోటళ్ల యజమానులు వాపోయారు.

# ఇప్పుడు తెలుస్తోందా...

హైదరాబాద్, కర్మ రిటర్న్స్... అంటే మనం చేసిన పనులే మనకు ఎదురవుతాయి. మంచి చేస్తే మంచి... చెడు చేస్తే చెడు జరుగుతుందని దీని సారాంశం. ఈ పదం ప్రస్తుతం తెలంగాణ మాజీ సీఎం, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పరిస్థితి సరిగ్గా సరిపోతుంది. అధికారంలో వున్న గత పదేళు ఇతరపార్టీలను దెబ్బతీసేందుకు కేసీఆర్ పిరాయింపులకు ప్రోత్సహించారు... ఇప్పుడు అవే ఫిరాయింపులు ఆయన కొంప ముంచుతున్నాయి. ఇటు రాష్ట్రంలో అధికారంలో వున్న కాంగ్రెస్, అటు దేశంలో అధికారంలో వున్న బిజెపి కేసీఆర్ తో ఆడుకుంటున్నాయి. దీంతో బిఆర్ఎస్ పార్టీ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇప్పటికే అధికారాన్ని కోల్పోయిన ఢీలా పడ్డ భారత రాష్ట్ర సమితి పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు తయారైంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి మొదలు ఆ పార్టీకి దెబ్బ మీద దెబ్బ పడుతోంది. ఇప్పటికే ఆ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు కాదు కార్యకర్తలు కూడా ఇతర పార్టీల్లోకి జంప్ అవుతున్నారు. ఈ ఫిరాయింపులను ఎలా ఆపాలో అర్థంకాక ఆ పార్టీ అధినేత కేసీఆర్ తల పట్టుకుంటున్నారు. అయితే తాజాగా ఆరుగురు బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు మూకుమ్మడిగా కాంగ్రెస్ లో చేరారు. మరికొందరు ఎమ్మెల్సీలు కూడా కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం. ఇలా ప్రస్తుతం అసెంబ్లీలో స్పష్టమైన ఆధిక్యంలో వున్న కాంగ్రెస్ మండలిలో బలం పెంచుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఈ కోరనే గంపగుత్తగా బిఆర్ఎస్ ఎమ్మెల్సీలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారు. ఎమ్మెల్సీలు దండె విఠల్, ఎం.ఎస్ ప్రభాకర్, భానుప్రసాద్, బస్వరాజు సారయ్య,యెగ్గె మల్లేశం, దయానంద్ లు కారు దిగి హస్తం గూటికి చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా వీరంతా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇప్పటికే మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కాంగ్రెస్ కు దగ్గరైన విషయం తెలిసిందే.ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓటమి తర్వాత కొంత మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు. కేసీఆర్ కు సన్నిహితులుగా పేరున్న బాన్సువాడ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి కూడా ఈ జాబితాలో ఉన్నారు. అలాగే కేసీఆర్ హయాంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా పనిచేసిన స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అయితే కాంగ్రెస్ లో చేరడమే కాదు తన కూతురు కావ్యను లోక్ సభ ఎన్నికల బరిలో నిలిపి బిఆర్ఎస్ ను చిత్తుగా ఓడించారు. ఇక ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లు బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ లో చేరారు. ఈ పిరాయింపుల్లో ఆసక్తికరమైనది కె. కేశవరావు కాంగ్రెస్ లో చేరడమే. బిఆర్ఎస్ అధికారంలో వుండగా కేసీఆర్ తో కేశవరావు ఎంత సన్నిహితంగా వుండేవారో అందరికీ తెలుసు. కేసీఆర్ బయటకు వచ్చాడంటే చాలు ఆయన వెంట కేశవరావు వుండేవారు. ఆయనను రాజ్యసభకు పంపి ఎంపీగా చేయడంతో పాటు కూతురు విజయలక్ష్మిని హైదరాబాద్ మేయర్ ను కూడా కేసీఆర్ చేసారు. అయినా కేసీఆర్ ఇలా ఓడారో లేదో అలా తన కూతురుని ముందుగా కాంగ్రెస్ లోకి పంపి తాజాగా కేశవరావు కూడా అధికారికంగా హస్తం కండువా కప్పుకున్నారు.. తన ఎంపీ పదవికి రాజీనామా చేసారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాస్త నయం... గౌరవప్రదమైన ఓట్లు,సీట్లు కేసీఆర్ పార్టీ. కానీ లోక్ సభ ఎన్నికల్లో మాత్రం బిఆర్ఎస్ ఘోరంగా ఓడిపోయింది. ఈ ఓటమిని ముందే గుర్తించిన సిట్టింగ్ ఎంపీలు రంజిత్ రెడ్డి, బిబి పాటిల్, రాములు పార్టీ మారారు. వీరంతా బిఆర్ఎస్ మళ్లీ సీటు ఇస్తామన్నా కాదని వేరే పార్టీలో చేరారు. ఊహించినట్లుగానే తెలంగాణలోని 17 లోక్ సభ స్థానాల్లో కనీసం ఒక్కటంటే ఒక్కటి కూడా బిఆర్ఎస్ గెలవలేదు. దీంతో ఇక బిఆర్ఎస్ పని ఖతం అనే భావన ప్రజల్లో ఏర్పడింది.

### ఫిరాయింపులపై బిఆర్ఎస్ నేతలు ఏమంటున్నారు...

భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి కొనసాగుతున్న వలసలు అధినాయత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇప్పటివరకు ఒక్కొక్కరుగా పార్టీ మారితే తాజాగా గుంపులు గుంపులుగా బిఆర్ఎస్ ను వీడుతున్నారు.

# సంక్షోభంలో ఇంధనం...



అమరావతి,గత ఐదేళ్లుగా జగన్ ప్రభుత్వం అస్తవ్యస్త విధానాల కారణంగా ఇంధన రంగం తీవ్ర సంక్షోభంలో పడింది. జనంపై భారం మోపుతూ.. అస్మదీయ కంపెనీలకు మేలు చేస్తూ దివాలా తీసేలా చేశారు. జగన్ ప్రభుత్వం తప్పిదాల కారణంగా ఇంధన రంగం ఏకంగా రూ.1,38,000 కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది.అంతకుముందు టీడీపీ ప్రభుత్వంలో రెట్టింపు ధరలకు ఎడాపెడా విద్యుత్ కొనుగోళ్లు చేశారు. కొనుగోలుపై భారం పడేలా ట్రూఅప్ పేరుతో భారీగా విద్యుత్ చార్జీలను పెంచారు. అదేసమయంలో అదానీ, షిర్డీసాయి వంటి అస్మదీయ కంపెనీలకు లబ్ధిచేకూర్చేలా అడ్డగోలు తీసుకున్నారు. తాడేపల్లి ప్రకారం ప్రణాళికా లోపంతో ఇష్టారాజ్యంగా అప్పులు చేశారు.యాజమాన్య నిర్వహణ లోపాలతో విద్యుత్ సంస్థలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. దీంతో విద్యుత్ రంగం పూర్తిగా కుదేలైంది. సాధారణంగా ఏ ప్రభుత్వమైనా తన పాలనాకాలంలోని విధానాలపై నిర్ణయాలను తీసుకుంటుంది.కానీ మాజీ ముఖ్యమంత్రి జగన్ మాత్రం తన హయాంలోనే కాకుండా తాను అధికారాన్ని చేపట్టక ముందు, తర్వాత కాలానికి కూడా అడ్డగోలుగా నిర్ణయాలు తీసుకున్నారు. 2014-2019 కాలంలో వైసీపీ ప్రభుత్వం లేదు. కానీ ఆ కాలానికి సంబంధించి ట్రూఅప్ చార్జీల కింద రూ.3,669 కోట్లను ప్రజల నుంచి వసూలు చేశారు. ఒకవైపు విద్యుత్ చార్జీలు పెంచుకుంటూ పోతూ.. మరోవైపు థర్మల్ యూనిట్ల ధర పెంచకుండా, పెరిగిన డిమాండ్ పేరుతో బయట నుంచి ఇబ్బడి ముబ్బడిగా అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేశారు. మరో వైపు విద్యుత్ సబ్సిడీ మొత్తం రూ.14,000 కోట్ల డిస్కమ్‌లకు చెల్లించలేదు. వీనింటిపైనా సోమవారం సీఎం చంద్రబాబు శ్వేతపత్రాన్ని విడుదల చేయనున్నారు. విద్యుత్ రంగాన్ని గాడినపెట్టి, పూర్వవైభవం అందించేలా నిర్ణయాలు తీసుకోబడుతుంది.

### ఐదేళ్లూ బాదుడే బాదుడు

2019 ఎన్నికల ముందు జగన్ విద్యుత్ చార్జీలను పెంచనంటూ హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తున్నారు. వ్యవసాయానికి పగటిపూట ఏకబిగిన తొమ్మిది గంటల విద్యుత్ ఇస్తానని హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చాక మాట తప్పారు. వినియోగదారులు భరించలేనంతగా విద్యుత్ చార్జీలను బాదేశారు. 2020కి కష్టకాలంలో నెలకు 500 యూనిట్ల వాడకం దాటిన వినియోగానికి 90 పైసలు చొప్పున రూ.1300 కోట్లను వసూలు చేశారు. ఇదే సమయంలో ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న వారిపై శ్లాబుల మార్పు పేరుతో రూ.1500 కోట్ల భారాన్ని వేశారు. 2021 ఏప్రిల్‌లో కిలోవాట్‌కు పది రూపాయలు పెంచడం ద్వారా రూ.3,542 కోట్ల భారాన్ని వేశారు. అంతకుముందు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2014-19 మధ్యకాలంలో వాడిన విద్యుత్‌పై ట్రూఅప్ పేరుతో రూ.3,669 కోట్లను వసూలు చేశారు. 2022లో శ్లాబులు కుదించేసి రూ.3,900 కోట్లను వసూలు చేశారు. ఫ్యూయల్, ఇందన కొనుగోళ్ల సర్దుబాటు పేరుతో రూ.700 కోట్లు వసూలు చేశారు. అదేవిధంగా 2021లో ఇంధన కొనుగోళ్ల సర్దుబాటు పేరుతో మరో రూ.3,082 కోట్లను జనం నెత్తిన జగన్ వేశారు. 2023 మేలో మరోసారి ఇంధన సర్దుబాటు పేరుతో రూ.400కోట్లు బాదేశారు.

### వేలాడుతున్న 'ట్రూఅప్' కత్తి

2022-23లో రూ.8,114 కోట్లు, 2023-24లో రూ.9,023 కోట్లు.. మొత్తంగా రూ.17,137 కోట్లను ట్రూఅప్ కింద వసూలు చేసుకునేందుకు ఆమోదం తెలపాలంటూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ)ని డిస్కమ్‌లు కోరాయి. వాస్తవానికి డిస్కమ్‌లు ప్రతిపాదనలు పంపిన 120 రోజుల్లో వాటిపై ఈఆర్సీ నిర్ణయం తీసుకోవాలి. కానీ అప్పటికే జగన్ ప్రభుత్వం ఎడాపెడా చార్జీలు పెంచడంతో జనం భయపడతారని భావించేమో కానీ నిర్ణయం తీసుకోలేదు. పెండింగ్‌లో ఉన్న రూ.17,137 కోట్ల ట్రూఅప్ ప్రతిపాదనలపై ఇప్పుడు ఏక్షణంలోనైనా ఈఆర్సీ నిర్ణయం తీసుకోవడానికి వీలులేదని ఇంధన రంగ నిపుణులు చెబుతున్నారు. ట్రూఅప్పై ఈఆర్సీ ఆదేశిస్తే దానిని ప్రభుత్వం అమలు చేయాల్సిందే. చార్జీలు పెంచుకునేందుకు డిస్కమ్‌లకు అవకాశం ఇస్తే కూటమి ప్రభుత్వం ప్రజాగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుంది. ఒకవేళ ప్రజల నుంచి వసూలు చేయకుండా ప్రభుత్వమే భరిస్తానంటే.. ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో ఉన్న ప్రభుత్వంపై మోయలేనంత భారం పడుతుంది.

### ఎడాపెడా కొనుగోళ్లు

గతంలో జగన్ ప్రతిపక్షంలో ఉండగా.. ధరలకు విద్యుత్‌ను కొనుగోలు చేస్తూ కమీషన్ల కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారంటూ చంద్రబాబుపై ఆరోపణలు గుప్పించారు. 2014-15లో యూనిట్‌కు రూ.3.79 చొప్పున చంద్రబాబు హయాంలో డిస్కమ్‌లు కొనుగోలు చేశాయి. 2018-19లో యూనిట్ రూ.4.06 చొప్పున డిస్కమ్‌లు సేకరించబడ్డాయి. ఈ విద్యుత్ కొనుగోళ్లలో అవినీతి జరిగిందంటూ జగన్ ఆరోపణలు చేశారు. కానీ జగన్ అధికారంలోకి వచ్చాక అంతకు రెట్టింపు ధరలకు విద్యుత్‌ను కొనుగోలు చేశారు. సగటున యూనిట్‌కు రూ.7.61 చొప్పున కొనుగోలు చేశారు. అవసరాల పేరుతో యూనిట్ విద్యుత్‌కు రూ.29 నుంచి రూ.35 వరకు కూడా జగన్ ఏలుబడిలో చెల్లించారు. విద్యుత్ కొనుగోళ్ల ?ధర యూనిట్‌కు రూ.10కి మించకూడదని ఈఆర్సీ ఆదేశాలు జారీ చేస్తే తప్ప కొనుగోళ్ల ధరల నియంత్రణలోకి రాలేదు.

### భారీ నష్టాలు

జగన్ జమానాలో విద్యుత్ రంగంలో నష్టాలు పెరుగుతూ వచ్చాయి. 2014-15 నాటికి రూ.6,625 కోట్లు నష్టాలు ఉండగా, 2023-24 నాటికి రూ.34,390 కోట్లకు పెరిగాయి. స్వల్పకాలిక విద్యుత్ కొనుగోలు కూడా భారీగా పెరిగింది. రాష్ట్రంలో కొత్తగా పరిశ్రమలు రాకపోయినా, వాణిజ్య సంస్థలు పెరగకపోయినా విద్యుత్ కొనుగోళ్లు పెరిగాయి. 2013-14లో 1291 మిలియన్ యూనిట్లు మాత్రమే బహిరంగంగా కొనుగోలు చేసిన డిస్కమ్‌లు.. 2023-24 నాటికి 11,655 మిలియన్ యూనిట్లు కొనుగోలు చేయడంపై నిపుణులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. విద్యుత్ ప్రవాహం పక్కదోవపడుతూ జగన్ అస్మదీయుల పరిశ్రమల్లోకి అనధికారికంగా సరఫరా చేయడం వల్లే ఇంత ఎక్కువ కొనాల్సి వచ్చిందంటూ అప్పట్లో నిపుణులు అనుమానాలు వ్యక్తం చేశారు.

# ఇంద్రకీలాద్రిపై ఆషాఢ ఉత్సవాలు

విజయవాడ,ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ సన్నిధిలో ఆషాడ మాసోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈరోజు నుంచి ఆగస్టు 4 వరకు ఈ మాసోత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారికి వైదిక కమిటీ సభ్యులు తొలిసారెను సమర్పించారు. మేళ తాళాలతో మంగళ వాయిద్యాలతో అమ్మవారికి కమిటీ సభ్యులు సారెను సమర్పించారు. అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర, జాకెట్, చలిమిడి, గోరింటాకును భక్తులు సమర్పించారు. ఆషాడ మాసం తొలిరోజు కావడంతో ఇంద్రకీలాద్రి భక్తులతో కిక్కిరిసింది. ఆషాడ మసోత్సవాల సందర్భంగా నెలరోజుల పాటు ఇంద్రకీలాద్రి భక్తులతో కిటకిటలాడనుంది. అలాగే అమ్మవారికి శివస్వామి సారెను సమర్పించారు.

# ఒక్కరే ఉన్నా గట్టిగా పోరాడారు.. జగన్ ఈ విషయం తెలుసా?



అమరావతి,చట్టసభలైన పార్లమెంటు, అసెంబ్లీలలో అధికార పక్షం ఒకవైపు ఉంటుంది. మరోవైపు.. సభలకు ఎంపికైన ప్రతిపక్షం ఉంటుంది. చట్ట సభ దృష్టిలో ఇద్దరికీ ఒకే అధికారం ఉంటుంది. అంటే.. చట్టసభల్లో గౌరవం నుంచి లభించే వేసుబాట్ల వరకు కూడా.. అధికార పక్షమైనా.. ప్రతిపక్షమైనా.. చట్ట ప్రకారం.. రాజ్యాంగం ప్రకారం ఒక్కటే. ఈ విషంలో తేడా లేదు. అయితే.. అధికార పక్షానికి లభించే అవకాశం చట్టాలు చేయడం. వాటిని ఆమోదించుకోవడం వరకు పరిమితం.కానీ, అధికార పక్షాన్ని ఇరుకున పెట్టే ప్రధాన అవకాశం ప్రతిపక్షానిదే. అంతేకాదు.. ప్రజాప్రాతినిధ్య చట్టం లోని పలు అంశాలను పరిశీలిస్తే.. ప్రతిపక్షం అడిగే ప్రతి ప్రశ్నకు అదికార పక్షం సమాధానం చెప్పాలి. అంతేకాదు.. అవిశ్వాస తీర్మానం కనుక పెడితే.. (దీనిని అడ్డుకునే అధికారం స్పీకర్‌కు కూడా లేదు) ఖచ్చి తంగా చర్చ చేపట్టి.. ఓటింగ్ నిర్వహించాల్సి ఉంటుంది. అదే సమ'యంలో ప్రతిపక్షం కొన్ని అంశాలను ప్రస్తావిస్తే.. పార్లమెంటరీ రూల్స్ 47, 142 ప్రకారం.. వాటిపైనా చర్చ చేపట్టాలి.ఇది.. ఇతమిత్థంగా రాజ్యాంగం చెబుతున్న మాట. కానీ.. ఇప్పుడు ఏం జరుగుతోందంటే.. బుల్ డోజ్ చేస్తున్నారు. అంటే.. మాట, విమర్శలతోనే సభలను గడిపేస్తున్నారు. ఇదేసమయంలో సంఖ్యా బలంతో కూడా.. సభలకు సంబంధం లేదు. అధికార పక్షం-ప్రతిపక్షం.. అనే రెండుకాన్సెప్టులు మాత్రమే సభ చూస్తుంది. ఉదాహరణకు ఉమ్మడి ఏపీలో లోక్‌సత్తా పార్టీ నుంచి జయప్రకాశ్ నారాయణ విజయం దక్కించుకున్నారు. ఆయన ఒక్కరు మాత్రమే ఆ పార్టీ నుంచి విజయం దక్కించుకున్నారు.ఇదేసమయంలో అనేక పార్టీలు ప్రతిపక్షంలో ఉన్నాయి. కానీ, సభా విషయానికి వస్తే.. ఆయన రూల్స్‌ను వినియోగించుకుని.. సభలో ఎక్కువ సేపు మైకు తెచ్చుకున్నారు. ఎక్కువ గంటల పాటు ప్రజల సమస్యలను ప్రస్తావించారు. మరి ఒక్కరే ఉన్నారు కదా.. అని మైకు ఇవ్వకుండా తప్పించుకునే ప్రయత్నం చేయలేదు. ఎందుకంటే.. బలమైన రూల్స్ ఉన్నాయి. వాటిని ఆయన వినియోగించుకుని ప్రశ్నలు లేవనన్నారు.ఇలానే ఇప్పుడు సంఖ్యా బలం ఉందా లేదా? అనే విషయాన్ని పక్కన పెడితే.. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని రూల్స్‌ను వినియోగించుకుంటే.. వైసీపీ కూడా బలమైన గళం వినిపించే అవకాశం ఉంది. ఈ విషయాన్ని జగ'న్ తెలుసుకుంటే.. బలమైన సంఖ్యాబలం లేకుండా.. బలమైన గళంతో తన వాణిని సభలోనే వినిపించే అవకాశం ఉంటుందని రాజ్యాంగం గురించి, సభల గురించి అనుభవం ఉన్నవారు చెబుతున్నారు. మరి ఏం చేస్తారో చూడాలి.

# 'నామినేటెడ్ కూటమి' పంపకాలు

అమరావతి : రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టుల పంపకాలపై టిడిపి కూటమిలో చర్చలు జరుగుతున్నట్లు సూచిస్తున్నాయి. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వివరాలను సోమవారం ఉదయం అందించాలని సాధారణ పరిపాలనశాఖ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. వీటితోపాటు సొసైటీ, ప్రత్యేక బాడీల్లో ఉన్న పోస్టుల వివరాలను కూడా అందించాలని కోరారు. దీనిలోని పార్టీలు ఏ పార్టీకి ఎన్ని కూటమిలు ఇవ్వాలి, ఏ పోస్టులు ఎవరికి ఇవ్వాలి అనే అంశంపై కసరత్తు జరుగుతోంది.

వివిధ శాఖల్లో సుమారు 95 కార్పొరేషన్ ఛైర్మన్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సమాచారం. వీటిలో 25 చైర్మన్ పోస్టులు జనసేన కోరినట్లు తెలిసింది. అయితే జనసేనకు, బిజెపికి ఎన్ని కేటాయిస్తారనేది తెలియాల్సి ఉంది. 2014-19 అధికారం టిడిపిలో ఉన్న సమయంలో బిజెపికి, జనసేనకు ఎలాంటి కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇవ్వలేదు. జనసేన కూడా ప్రత్యక్షంగా ఎన్నికల్లో పోటీ చేయడానికి ఈ ప్రస్తావన కూడా రాలేదు. ఇప్పుడు ఎవరికి ఏం కేటాయిస్తారనేది వేచిచూడాల్సి ఉంది. టిడిపిలో నామినేటెడ్ పోస్టులు కోరుతున్న వారిలో ఆశావహులు భారీగానే ఉన్నారు. మూడేళ్ల వరకు ఎమ్మెల్సీ పోస్టులు కూడా ఖాళీ అయ్యే అవకాశం లేదు. కేవలం ఐదు ఖాళీలు మాత్రమే వచ్చే ఏడాది రానున్నాయి. మాజీ మంత్రులు, సీనియర్‌లు కూడా నామినేటెడ్ పోస్టులను దక్కించుకునేందుకు నాయకులు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే టిడిపి ఆశావహుల నుండి దరఖాస్తుల స్వీకరణ. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పార్టీకి ఎవరు ఎలా పనిచేశారన్న అంశం ప్రాతిపదికగా అంతర్గతంగా ర్యాంకులు అందిస్తున్నాయి. దీనికి తగిన పదవుల్లో అవకాశం చూస్తోంది. ఆశావహుల నుంచి వచ్చిన దరఖాస్తులను టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్క్రూటినీ చేస్తారని టిడిపి నాయకులు చెబుతున్నారు. అనంతరం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తుది నిర్ణయం తీసుకుంటారని అంటున్నారు.

# లెక్క.. ఇక పక్కా! సాగుపై అధ్యయనం

ఖమ్మం :తెలంగాణలోని రైతు భరోసా పథకం నిజమైన రైతులకు అందజేయడం కోసం సాగుపై అధ్యయనం ప్రభుత్వం చేపట్టింది. సాగు వివరాలు పక్కాగా నమోదు చేయడం కోసం పైలట్ ప్రోగ్రాం కింద ఐదు జిల్లాలను ఎంపిక చేసింది. రాష్ట్రంలో ఖమ్మం, సంగారెడ్డి, కామారెడ్డి, కరీంనగర్, హనుమకొండ జిల్లాల్లో సాగు అధ్యయనం చేపట్టింది. ఖమ్మం జిల్లాల్లో రెండు మండలాల్లో సర్వే కార్యక్రమాన్ని అధికారుల బృందం పూర్తి చేసింది. ఖమ్మం, నేలకొండపల్లి మండలాల్లో 53 వేల సర్వే నంబర్లలో సుమారు లక్ష ఎకరాల భూమిని సర్వే చేశారు. ఇందుకు సంబంధించి యాప్‌లో వాటి వివరాలను అధికారులు నమోదు చేశారు.గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు పథకం పక్కదారి పట్టిందని, సాగుకు పనికిరాని భూములకు, కొండలు, గుట్టలకు కూడా ఈ పథకం వర్తించిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపణ. ప్రభుత్వం వద్ద ఉన్న రికార్డుల ప్రకారం కొన్ని ప్రత్యేక సర్వే నెంబర్లలో వ్యవసాయ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా చేసిన సర్వే లో అక్రమాలు జరిగినట్టు బయటపడింది. రైతు బంధు స్థానంలో రైతు భరోసా పథకాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. సాగు భూముల వాస్తవిక పరిస్థితులను బట్టి రైతు భరోసా వర్తించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.తెలంగాణలో ఐదు జిల్లాల్లో పైల ట్ ప్రొగ్రామ్ కింద సర్వే చేసి సాగు వాస్తవిక వివరాలను సేకరించాలని ప్రభుత్వం ఆదేశించింది. సాగులో ఎన్ని ఎకరాలు ఉన్నాయి? ఏయే పంటలను రైతులు సాగు చేస్తున్నారు? సాగులో లేని ఎకరాలు ఎన్ని ఉన్నాయి? గతంలో సాగు చేయకపోవడానికి కారణం ఏమిటి? అనే వివరాలు సేకరించి యాప్‌లో నమోదు చేయాలని సూచించింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ అధికారులు



పూర్తి స్థాయిలో అధ్యయనం చేశారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ స్వీయ పర్యవేక్షణలో అధికారులు వారం రోజుల పాటు సర్వే నిర్వహించారు. మొత్తం 435 బృందాలుగా ఏర్పడిన అధికారులు ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రకారం 53 వేల సర్వే నెంబర్లలో సుమారు లక్ష ఎకరాలను పరిశీలించారు. ఖమ్మం జిల్లాలో ఏఓలు, ఏఈఓలు, గ్రామ కార్యదర్శులు, ఇతర పంచాయతీ సిబ్బందిని వినియోగించి అధికారులు సర్వే చేయించారు. జిల్లాలో ఖమ్మం రూరల్, నేలకొండపల్లి మండలాల్లో సర్వే పూర్తి చేశారు. వారు ఇచ్చే వివరాలను గ్రామాలు, మండలాల వారీగా తయారు చేశారు. వాటిని యాప్‌లో నమోదు చేశారు. అక్రమాలు జరిగాయో లేవో అనేది అధికారులు వెల్లడించలేదు.

# 'హంద్రీనీవా'లో కదలికొచ్చేనా?



అనంతపురం : ఉమ్మడి అనంతపురం జిల్లాకు సాగు, తాగు నీటిని అందించే కీలక ప్రాజెక్టు హంద్రీనీవా విస్తరణ పనులు ఎక్కడివక్కడే అన్న చందంగా మారాయి. ప్రధాన కాలువ వెడల్పు పనుల్లోనూ కదలిక లేదు. కేవలం 1,800 క్యూసెక్కుల వరకే నీటిని తీసుకునేందుకు పరిమితమైంది. ఈ ప్రాజెక్టు ఆధారంగా ఉమ్మడి అనంతపురం అనేక ప్రాంతాలకు నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. ఆ పనుల్లో కదలిక లేదు. ఇవి పూర్తయితే అనంతపురం జిల్లాకు 40 టిఎంసిల నీళ్లు వచ్చేవి.

ఆగిన కమ్యూనిటీ లిఫ్ట్ అండ్ డ్రిప్ ఇరిగేషన్

ఉరవకొండ నియోజకవర్గంలో 50 వేల ఎకరాల సాగు నీటికి అందించే లక్ష్యంతో కమ్యూనిటీ లిఫ్టు అండ్ డ్రిప్ ఇరిగేషన్ విధానంలో రూ.890 కోట్లతో ప్రాజెక్టును నిర్మించారు. ఇటువంటి విధానం కర్ణాటకలోని రామతాల్ ప్రాంతంలో ఇప్పటికే ఉంది. అది దేశంలోనే మొట్టమొదటిది. మన రాష్ట్రంలోనిది రెండోవది. మెగా సంస్థకు ఈ పనులను అప్పగించారు. గడిచిన ఐదేళ్లలో టెండర్ల పునఃసమీక్ష పేరుతో పనులు ముందుకు కదలలేదు.

భైరవానితిప్పకు తప్పనితిప్పలు

హంద్రీనీవా మొదటి దశ చివరి పాయింట్ అయిన జీడిపల్లి నుంచి ఎత్తిపోతల ద్వారా కల్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాలకు సాగు, తాగు నీటిని అందించే లక్ష్యంతో భైరవానితిప్ప ప్రాజెక్టును నిర్మించారు. రూ.967 కోట్లతో ఈ ప్రాజెక్టు ద్వారా 22,323 ఎకరాలకు నీటిని అందజేయాలనేది లక్ష్యం. భూసేకరణ పేరుతో గడిచిన ఐదేళ్లు పనులు ముందుకు సాగలేదు. చివర్లో భూసేకరణకు నిధులు విడుదల చేసినా ఇంకా పూర్తి కాలేదు. దీంతో, పనులు ముందుకు సాగలేదు.

అటకెక్కిన అప్పర్ పెన్నార్

లక్ష ఎకరాల ఆయకట్టుకు నీరిచ్చే లక్ష్యంతో చేపట్టిన అప్పర్ పెన్నార్ పనులు అటకెక్కాయి. ఈ పనులను రూ.803.97 కోట్లతో చేసారు. నాలుగు రిజర్వాయర్లు నిర్మించాల్సి ఉంది. ఇప్పటి వరకు కనీసం భూసేకరణ కూడా పూర్తి కాకపోవడంతో పనులు ముందుకు సాగలేదు.

పుట్టపర్తి ఎత్తిపోతలు

పుట్టపర్తి నియోజకవర్గంలో 195 చెరువులకు రూ.864.8 కోట్లతో 2022 సెప్టెంబర్‌లో చేపట్టిన పనులు నత్తనడకన సాగుతున్నాయి. ముదిగుబ్బ మండలంలో నిర్మించిన జిల్లేడుబండ పనుల తీరూ ఇదే విధంగా ఉంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లా అంతటికీ, ప్రస్తుతం అందించే లక్ష్యంతో సాగు హంద్రీనీవా విస్తరణ పనులు ప్రకటనలకే పరిమితమయ్యాయి. నూతన ప్రభుత్వం ఈ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఈ తెలంగాణకు ఏమైంది? ఒకవైపు డ్రగ్స్.. మరోవైపు సారా!



హైదరాబాద్,: 'ఈ తెలంగాణకు ఏమైంది? ఒకవైపు డ్రగ్స్, మరోవైపు సారా. కొందరి పోలీసులు, ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్య ధోరణికి తప్పదు భారీ మూల్యం' అంటూ సాక్ష్యాత్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల కమాండ్ కంట్రో ల్ సెంటర్‌లో జరిగిన సమావేశంలో ఆగ్ర హం వ్యక్తం చేశారు. సీఎం ఆందోళనకు తగ్గట్టుగానే తెలంగాణలో డ్రగ్స్, సారా కేసులు దారుణంగా పెరిగాయి. 5 నెలల రాష్ట్ర నార్కోటిక్ బ్యూరో లెక్కలే ఇందుకు నిదర్శనం. ఇటు పోలీసులు, అటు ఎక్సైజ్ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా జరిపిన సోదాల్లో సుమారు రూ.100 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. ఇందులో ఐదు నెల్లలో పోలీసులు నమోదు చేసిన డ్రగ్స్ కేసులు 788 ఉండగా.. ఆరు నెల్లలో ఎక్సైజ్ సిబ్బంది నమోదు చేసినవి 200 వరకు ఉన్నాయి.

రూ.180 కోట్లకు డ్రగ్స్ అంచనా..

కేవలం ఐదు నెలల్లోనే రూ.75 కోట్ల విలువైన డ్రగ్స్‌ను పోలీసులు, యాంటీ నార్కోటిక్ బ్యూరో సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ఈ ఏడాది చివరికి ఈ అంచనా విలువ సుమారు రూ.180 కోట్ల వరకు ఉండొచ్చని నార్కోటిక్ బ్యూరో అధికారులు చెబుతున్నారు. అలాగే కేసులు కూడా సుమారు 2,000 వరకు నమోదు అవ్వొచ్చని, 3,800 మందిని అరెస్టు చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. ఎన్డీపీఎస్ యాక్టు ప్రకారం నమోదైన కేసుల ఆధారంగా ఇప్పటి వరకు నిందితుల నుంచి రూ.47.16 కోట్ల విలువైన స్థిర, చర ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. వీటిల్లో అత్యధికంగా సైబరాబాద్ కమిషనరేట్‌లోని షాద్‌నగర్ పోలీసు స్టేషన్‌లో రూ.23 కోట్లు, గచ్చిబౌలి పీఎస్‌లో రూ.14.64 కోట్ల ఆస్తులు ఉన్నాయి. ఈ ఐదు నెలల్లో సుమారు రూ.102.41 కోట్ల విలువైన 42,190 కేజీల డ్రగ్స్‌ను ధ్వంసం చేశారు. వీటిల్లో భారీగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 26,221 కేజీల గంజాయిని ధ్వంసం చేశారు.

గుప్పుమంటున్న గుడుంబా..

బీఆర్ఎస్ హయాంలో సారా తయారీపై కేసీఆర్ ఉక్కుపాదం మోపారు. ప్రభుత్వం మారిన వెంటనే సారా మాఫియా రెచ్చిపోయింది. ఎక్కడిక్కడే మళ్లీ తయారీ మొదలుపెట్టడంతో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎక్సైజ్‌శాఖ ఎక్కడికక్కడ దాడులు మొదలుపెట్టింది. ఆగస్టు నాటికి సారాను పూర్తిగా నిర్మూలించాలనే ఉద్దేశంతో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది విస్తృత దాడులు చేపడుతున్నది. ఈ క్రమంలో గడిచిన ఆరు నెలల్లో 3,380 సారా తయారీదారులపై కేసు నమోదు చేసి, 16,951 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. 61,739 కేజీల బెల్లం, 3,512 కేజీల పటిక, 211 వాహనాలు స్వాధీ నం చేసుకున్నారు. మొత్తం 1,159 మందిని అరెస్టు చేసి, 14,83,600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. అలాగే 579 కేజీల గంజాయి, 80 గ్రాములు హషిష్ అయిల్, 1.83 కేజీల గంజాయి చాక్లెట్లు, 1 గ్రాము ఓజీ కుష్, 12.98 కేజీల పప్పి హషీ, 0.345 గ్రాముల ఓపీఎం, 60.23 గ్రాముల ఎండీఎంఏ, 25 ఎస్ఎస్డీ బ్లాట్స్, 55.3 కేజీల అల్ఫోజోలం స్వాధీనం చేసుకున్నారు. 302 మందిపై కేసులు నమోదు చేశారు.

# ఇదేదో అప్పుడే చేసి ఉంటే.. బాగుండేది జగన్ సర్!

అమరావతి,"పార్టీ ఓడిపోయినప్పుడు ప్రజలు గుర్తుకు వచ్చారు. రూల్స్ గుర్తుకు వచ్చాయ్. న్యాయం, చట్టం అంటూ ఉన్నాయన్న విషయం కూడా గుర్తుకు వచ్చింది. అదేదో అధికారంలో ఉన్నప్పుడే గుర్తు పెట్టుకుని.. బాగుండేది"- ఇదీ.. ఇతమిత్తంగా వైసీపీ అధినేత, మాజీ సీఎం జగనన్‌ను ఉద్దేశించి జనాల నుంచి వినిపిస్తున్న మాట. ఐదేళ్ల అధికారం అయిపోయిన తర్వాత.. అనూహ్య ఓటమిని చవి చూసిన తర్వాత.. ఆయనకు పై వన్నీ గుర్తుకు వస్తున్నాయని కొందరు ఎద్దేవా చేస్తున్నారు. ప్రస్తుతం తన సొంత జిల్లా కడపలో జగన్ పర్యట చేస్తున్నారు. వైఎస్ జయంతిని పురస్కరించుకుని ఆయన కడపలోనే ఉండనున్నారు.అయితే.. ఈ సందర్భరా గత రెండు రోజులుగా స్థానిక ప్రజలను జగన్ కలుస్తున్నారు. వారి నుంచి సమస్యలు తెలుసుకుంటున్నారు. వాస్తవానికి మాజీ సీఎంగా జగన్.. తన సొంత నియోజకవర్గం పులివెందులలో సమస్యలు ఉండవని భావించారు. అధికారంలో ఉన్నపుడు భారీ స్థాయిలో నిధులు ఇచ్చారు. పదవులు కూడా ఇచ్చారు. సో.. ఆయనకు తన సొంత నియోజకవర్గంలో అసలు సమస్యలు ఏముంటాయిలే అని కూడా అనుకుని ఉంటారు. కానీ, ప్రజాలు ఇప్పుడు తండోపతండాలుగా ఆయన చుట్టూ చేరుతున్నారు. తమకు పథకాలు అందలేదని.. తాము అర్హులమైనా.. శా తీసేమని వందల సంఖ్యల ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నారు.ఇదేసమయంలో స్థానిక నేతల దూకుడుపైనా కొందరు క్షేత్ర స్థాయిలో నాయకులు ఫిర్యాదులు చేస్తున్నారు. దీనితో జగన్ ఒకింత ఉలిక్కి పడే పరిస్థితి ఎదురవుతోంది. ఇలా.. జరిగిందా! అని ఆయన ఆశ్చర్యం కూడా వ్యక్తం చేస్తున్నారు. అయితే.. ఇక్కడ చిత్రం ఏంటంటే.. జగన్ సొంత నియోజకవర్గంలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే.. ఇక, వేరే వారి నియోజకవర్గాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవడం పెద్ద కష్టం కాదు. సో.. ఇప్పుడు ప్రజల ఆవేదన విన్న తర్వాత.. వారి ఆక్రోశం గమనించిన



తర్వాత.. ఎక్కడ తప్పు జరిగిందో.. ఎలా ఓటమి చెందామో.. ఆయనకు అర్థమై ఉంటుంది.కానీ, ఇప్పటికే సమయం గడిచి పోయింది. ఇప్పుడు అర్జీలు తీసుకుని.. విన్న పాలకు సంబంధించిన పత్రాలు తీసుకుని ఏం చేయగలరు. సభలో పోరాటం చేద్దామంటే వెళ్తారో లేదో కూడా తెలియలేదు. పోనీ.. ఆయా సమస్యలు.. ప్రతిపక్షం హయాంలో జరిగాయా? అంటే అది కూడా కాదు. తన ఏలుబడిలోనే జరిగిన అన్యాయాలు. దీంతో జగన్‌కు ఇప్పుడు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. ఏం చేయాలో కూడా తెలియ ని స్థితి నెలకొంది. ఆ నాడే ప్రజా దర్బార్‌లు నిర్వర్తించి.. ప్రజా సమస్యలపై ఫోకస్ పెట్టి ఉంటే.. అధికారం బాగుండని, అధికారం కోల్పోయాక.. పదవి చేజారక.. పరిస్థితి ఇలా ఉందా? అని వగచి ఏం ప్రయోజనం అంటున్నారు.

# అవినీతి కేసులో గుంతకల్లు డిఆర్ఎం

అనంతపురం,అవినీతి కేసులో గుంతకల్లు డీఆర్ఎం వినీత్ సింగ్‌ను సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. కడప జిల్లాకు చెందిన ఓ రైల్వే కాంట్రాక్టర్‌ను రైల్వే అధికారులు లంచం డిమాండ్ చేశారు. ఈ క్రమంలో రైల్వే అధికారులపై సీబీఐకి కాంట్రాక్టర్ రమేష్ రెడ్డి ఫిర్యాదు చేశారు. కాంట్రాక్టర్ ఫిర్యాదు మేరకు రెండు రోజుల పాటు అధికారులు తనిఖీలు చేపట్టారు. అనంతరం గుంతకల్లు డీఆర్ఎం వినీత్‌తో పాటు, కుందా ప్రదీప్ బాబు, అక్కిరెడ్డి, బాలాజీ, లక్ష్మీపతి రాజులను సీబీఐ అదుపులోకి తీసుకుంది. గుంతకల్ రైల్వే డివిజన్ పరిధిలో జరిగిన కాంట్రాక్ట్ పనుల్లో రైల్వే అధికారులు కోట్ల రూపాయల్లో అవినీతికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. ఇందులో భాగంగా గుంతకల్లు డీఆర్ఎం వినీత్ సింగ్‌లతో పాటు మిగిలిన వారిని అరెస్ట్ చేసిన సీబీఐ అధికారులు.. వారిని వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు ముగిసిన అనంతరం అరెస్టు అయిన రైల్వే అధికారులను సికింద్రాబాద్ తరలిస్తున్నారు. గుంతకల్లు రైల్వే డీఆర్ఎం కార్యాలయం వివిధ విభాగాల్లో సీబీఐ సోదాలు చేసింది. రైల్వే డీఆర్ఎం వినీత్‌సింగ్ నివాసంలో తనిఖీలు పూర్తయ్యాయి. సింగ్ నివాసంలో భారీగా బంగారం, నగదు పట్టుబడింది. ఎనిమిది మంది సిబ్బందిని సీబీఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. గుంతకల్లు డీఆర్ఎం వినీత్‌సింగ్, డీఎఫ్ఎం ప్రదీప్ బాబు, సిబ్బంది రాజు, ప్రసాద్, బాలాజీ సీబీఐ అదుపులో ఉన్నారు. నిందితులను వైద్య పరీక్షల నిమిత్తం గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం వారిని సీబీఐ కోర్టుకు తరలించనున్నారు. గుంతకల్లు డీఆర్ఎం కార్యాలయంలో భాగమైన ఆర్థిక విభాగంలో పనిచేస్తున్న సిబ్బంది నివాస గృహాల్లో సికింద్రాబాద్‌కు చెందిన సీబీఐ అధికారులు తనిఖీలు చేశారు. ఆర్థిక విభాగంలో పని చేస్తున్న సీనియర్ డివిజన్ ఫైనాన్స్ మేనేజర్(డీఎఫ్ఎం) ప్రదీప్‌బాబుతో పాటు మరికొందరు సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణలు రావడంతో సీబీఐ అధికారులు గత

# భారత్‌కు శ్రీలంక షాక్..



టోక్యో : కష్టకాలంలో ఆదుకున్న భారత దేశాన్ని శ్రీలంక పట్టించుకోవడం లేదు. శ్రీలంక జలాల నుంచి చైనా పరిశోధక నౌకలు తమపై నిఘా పెట్టే అవకాశం ఉందన్న భారత్ ఆందోళనను శ్రీలంక పెడచెవిన పెట్టింది. జపాన్‌లో పర్యటిస్తున్న శ్రీలంక విదేశాంగ శాఖ మంత్రి అలీ సబ్రీ ఆ దేశ మీడియాతో మాట్లాడుతూ, విదేశీ పరిశోధక నౌకలపై తమ దేశం విధించిన మారటోరియం వచ్చే జనవరి వరకు మాత్రమే అమలవ మిగిలినది. ఆ తర్వాత దానిని కొనసాగించబోమని చెప్పారు. కేవలం చైనా నౌకలను మాత్రమే అడ్డుకోలేమన్నారు.

ప్రాచీన సౌదీలో అద్భుత కట్టడాలు!

దుబాయ్: సౌదీ అరేబియాలో 6,500 నుంచి 8 వేల ఏండ్ల క్రితం అద్భుతమైన కట్టడాలు ఉండేవని ఆస్ట్రేలియన్ పరిశోధకులు చెబుతున్నారు. 'లెవెంట్' జర్నల్ నివేదిక ప్రకారం.. ఈ కట్టడాలను స్టాండింగ్ స్టోన్ సర్కిల్స్ అంటారు. అప్పట్లో అక్కడి ప్రజలు తినే ఆహారం, వాడిన పరికరాలు, ధ రించిన ఆభరణాల గురించి ఆధార లు లభించాయి. అగ్నిపర్వత ప్రాంతంలోని హర్రట్ 'ఉవేరిడ్'లో ఉన్న కొన్ని కట్టడాలను పరిశీలించినపుడు ఈ వివరాలు తెలిశాయి. ఈ కట్టడాల్లో 1,000 సంవత్సరాలకు పైగా నివసించిన ప్రజల అవశేషాలను గుర్తించారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com